అంతిమయాత్రలో పాడె మోస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వెంకటయ్య మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 4 : వెంకటయ్య మృతి బీఆర్ఎస్ పార్టీకి, ప్రజలకు తీరని లోటని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూరు మండలం చిన్నపెండ్యాల మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి వెంకటయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వెంకటయ్య అంతిమయాత్రలో పాల్గొని పాడెను మోశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తన మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో తనకు అండగా ఉండి, పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వెంకటయ్య మృతి తీరని లోటన్నారు. ఆయన కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని కడియం శ్రీహరి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరితా బాలరాజు, ఎంపీటీసీలు ఉమాసమ్మయ్య, మారపెల్లి లలితాదేవీ శ్యాంకుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, ఇల్లందుల సుదర్శన్, ఎడవెల్లి మాధవరెడ్డి, చిర్ర నాగరాజు, మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజు తదితరు లు పాల్గొన్నారు.

ఇప్పగూడెంలో జాతర పనులను ప్రారంభిస్తున్న అజయ్‌రెడ్డి

సమ్మక్క జాతరలో భక్తులకు వసతులు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 4 : మండలంలోని ఇప్పగూడెం శివారులో జరిగే సమ్మక్క, సారలమ్మ జాతర ప్రదేశంలో భక్తుల కోసం వసతులు కల్పిస్తున్నట్లు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నెలమంచి అజయ్‌రెడ్డి అన్నారు. ఆదివారం శానిటేషన్, తాగునీటికి సంబంధించిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పల్లెరవీందర్, మంద రాజు, మందపురం ఎల్లగౌడ్, సెల్ కొమురయ్య, ఎండీ మహిపాషా, దామెర రాజు, బొంకూరి దయాకర్, కత్తుల రాజు, లింగనబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలింపూర్‌లో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ వాసవి

ఆలింపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 4 : మండలంలోని ఆలింపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం హైదరాబాద్ బోడుప్పల్‌లోని అభయ మల్టీ స్పెషాలిటీ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వాసవి ఈ సందర్భంగా సుమారు 200మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి చూపుతో బాధపడుతున్న వారికి అభయ ఆసుపత్రిలో ముందుగా టెస్ట్‌లు నిర్వహిస్తామని, అవసరమైన వారికి కంటి ఆపరేషన్ చేస్తామని వెల్లడించారు. అభయ ట్రస్టు ఆధ్వర్యంలో నెలకు 10 మందికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ జహంగీర్, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SERVICE

లోన్స్

★SBI లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త.. ఎటువంటి సమస్యలున్న Solve చేసి అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్: 9493910808.
NTW-321488

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

CHANGE OF NAME

I, BANDA PRABHAKER REDDY (Old Name), S/O. BANDA SRINIVAS REDDY, R/o. H.No. 3-146, Ananthasagar Village, Hasanparthy Mandal, Hanumakonda Dist.- 506371, T.S., India. have Changed My Name as BANDA PRABHAKAR REDDY (New Name), S/o. BANDA SRINIVAS REDDY and solemnly declare.

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు పృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

వరి పొలాన్ని నష్టం చేస్తున్న కోతులు, (ఇన్‌సెట్‌లో) గుల్లేరుతో కోతులను తరుముతున్న రైతు

వానరాల స్వైర విహారం..

- వరి, మక్కజొన్నతోపాటు కూరగాయల తోటలకు నష్టం
- చీడపీడల కంటే కోతులతోనే రైతులకు తిప్పలు
- రోజంతా చేన్ల వద్ద కాపలాకాస్తున్న వైనం
- ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 4 : ఆరుగాలం కష్టపడి పంటలను కాపాడుకునేందుకు రైతులు శ్రమిస్తున్న తరుణంలో వానరాల బెడద సమస్యలా మారింది. చీడపీడల కంటే కోతుల స్వైర విహారంతో పంటలతోపాటు కూరగాయల తోటలకు నష్టం వాటిల్లుతున్నది. బీఆర్ఎస్ పాలనలో బీడు భూములకు సాగునీరందింది. కరెంటు సమస్య పరిష్కారం కావడం, వ్యవసాయానికి ఉచితంగా నిరంతర విద్యుత్ ఇవ్వడంతో వ్యవసాయం పండుగలా మారింది. దీంతో జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. ఈ నేపథ్యంలో రైతులు తమకున్న వ్యవసాయ భూమిలో వరి, మక్కజొన్నతోపాటు కూరగాయల్లో ప్రధానంగా టమాట, చిక్కుడు సాగు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. వేసిన పంటలను రైతులు కంటికి రెప్పలా కాపాడుకుంటున్న తరుణంలో కోతులు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. దీంతో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుండడంతో ఆందోళన చెందుతున్నారు.

సమస్యలా మారిన వానరాలు..

పంటల సాగుకు పెట్టుబడి ఖర్చులు పెరిగిన తరుణంలో మరోవైపు వందలాదిగా వస్తున్న వానరాలతో రైతులకు నష్టం జరుగుతున్నది. మక్కజొన్న, వేరుశనగ చేన్లలోకి నిత్యం పెద్ద సంఖ్యలో కోతులు వస్తున్నాయి. పంటలను చిందర వందర చేయడమేగాక వేర్లతో సహా పెకిలిస్తున్నాయి. పంట దిగుబడి వస్తుందనుకునే తరుణంలో మక్కజొన్న కంకులు, వేరుశనగ కాయలను తెంపుతున్నాయి. పిందె దశలో వీటిని ధ్వంసం చేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కోతులను నివారించేందుకు కొన్ని చోట్ల కొండెంగలను తీసుకొస్తున్నారు. మరికొన్ని చోట్ల వడిసెలు, గుల్లేరును వినియోగిస్తున్నారు. మరికొందరు రైతులు చేన్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. అయినా కోతుల నివారణ సమస్యలా మారింది. వీటికి ఒక్కో రైతు నెలకు సుమారు రూ.500 నుంచి రూ.800 వరకు ఖర్చు చేస్తున్నారు. శివునిపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు ఎకరంన్నరలో వరి, అర ఎకరంలో మక్కజొన్న, మరో ఎకరంన్నరలో టమాట, చిక్కుడు, వంకాయ తోటలను సాగు చేస్తున్నాడు. మక్కజొన్న చేనులో ఇప్పుడిప్పుడే కంకులు పెరుగుతుండగా కోతులు వీటిని తినేస్తున్నాయి. వీటి నివారణకు సుమారు రూ.5 వేలు ఖర్చు చేసి పంట చుట్టూ వల ఏర్పాటు చేశాడు. వారానికి ఐదారు సార్లు కోతుల గుంపులు వస్తూ పంటను దెబ్బతీస్తున్నాయని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కోతులను తరిమి కొట్టడానికి నెలకు రూ.500 వరకు ఖర్చు చేయాల్సి వస్తున్నదని తెలిపాడు. ప్రతి రోజూ కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరు పంటకు కాపలా కాయాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశాడు.

కోతుల భయం ఎక్కువగా ఉంది..

నేను వరితోపాటు మక్కజొన్న సాగు చేశాను. ఇంట్లో రోజు వారి ఖర్చుల కోసం టమాట, చిక్కుడు, వంకాయ తోటలు పండిస్తున్నా. కూరగాయలను గ్రామంలోనే అమ్ముకుంటాం. కానీ రెండు, మూడు రోజులకోసారి 200 నుంచి 300 కోతులు గుంపులుగా వస్తున్నాయి. ఇవి పంట చేన్లలో పడి నాశనం చేస్తున్నాయి. పంటలు రోగాల బారిన పడకుండా కాపాడుకోవడం కంటే కోతుల బెడద నుంచి కాపాడు కోవడం కష్టంగా ఉంది. ఉదయం 9 గంటల నుంచి చీకటి పడే వరకు పంటల వద్ద కాపాలా కాయాల్సి వస్తున్నది. కోతుల గుంపులను తరమడం కోసం కుటుంబ సభ్యులందరం నానా తిప్పలు పడాల్సి వస్తున్నది. పంటలు చేతికి వచ్చే సమయంలో అప్పుడప్పుడు ఆ దేవుడు కన్నెర్ర చేస్తే, కోతులు మాత్రం పంటలు వేసినప్పటి నుంచి పాడు చేస్తున్నాయి. ప్రభుత్వం రైతుల సమస్యలను గమనించి కోతుల బెడద నుండి కాపాడి మమ్ములను ఆదుకోవాలి.

- పిట్టల శంకర్, రైతు, శివునిపల్లి

కోతుల బెడదతో పంట చుట్టూ ఏర్పాటు చేసిన వల

బీజేపీ విధానాలపై ఉద్యమించాలి : సీఐటీయూ

పాలకుర్తి, ఫిబ్రవరి 4: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఒక్కరూ ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు చిట్యాల సోమన్న పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల ముందు చెప్పిన ప్రధాని మోదీ ఆచరణలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ లక్షలాది మందిని నిరుద్యోగులుగా మారుస్తున్నారని తెలిపారు. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నా నియంత్రించడంలేదని, దీంతో పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని సోమన్న వివరించారు. రవాణా రంగంలో రైల్వే, రోడ్లు, విమానాలు, ఎల్ఐసీ వంటి ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆయన తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేయాలని కోరారు.

ఉచిత వైద్య పరీక్షలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఎదురుగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో లేబర్‌కార్డు కలిగి ఉన్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్ సుమన్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్డు ఉన్న వారందరూ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నదే తమ ఆశయమన్నారు.

సేవ చేయడంలోనే సంతృప్తి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 4 : పేదలకు సేవ చేయడంలోనే ఆత్మ సంతృప్తి ఉంటుందని బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని కొన్నె గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఎంతో మందికి పేదలకు బియ్యం, ఆర్థిక సాయం అందించామన్నారు. వైద్యపరంగా తనవంతు చేయూతనిస్తున్నామని తెలిపారు. మృతుల కుటుంబాలకు సాయం చేయడంతో పాటు పేదింటి యువతుల పెళ్లిళ్లకు తనవంతుగా ఆర్థిక సాయం అందించానన్నారు.

విద్యార్థులకు కరాటే శిక్షణ

బచ్చన్నపేట, ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో ప్రతి రోజూ విద్యార్థులకు ఉచితంగా కరాటేలో శిక్షణ ఇస్తున్నట్లు వేద కరాటే అకాడమీ మాస్టర్ పెచ్చెట్టి త్రివిక్రమ్‌రావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడారు. తన స్వగ్రామమైన బచ్చన్నపేటలో విద్యార్థులకు ఉచితంగా రెండేళ్ల కోర్సును అందిస్తున్నట్లు తెలిపారు. నర్మెట, ఎర్రగొల్లపహాడ్‌లోనూ కరాటే క్లాసులు నిర్వహిస్తున్నట్లు త్రివిక్రమ్‌రావు చెప్పారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కేసీఆర్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి

చిల్పూరు గుట్ట ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు



పల్లగుట్ట జీపీ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న శ్రీధర్‌రావు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 4 : పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ఉద్యమ నేత కేసీఆర్ పాలనలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని చిల్పూరు బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. ఇందులో గ్రామ పంచాయతీ పాలకవర్గాల కృషి ఎంతగానో ఉందన్నారు. చిల్పూరు మండలం పల్లగుట్ట సర్పంచ్, వార్డు సభ్యుల పదవీ కాలం గత నెలతో ముగిసిన సందర్భంగా ఆదివారం పంచాయతీ పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రావు మాట్లాడుతూ కేసీఆర్ దిశా నిర్దేశంతోనే గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు. గ్రామాభివృద్ధిలో అనుభవం ఉన్న పంచాయతీ పాలకవర్గ సభ్యులు భవిష్యత్‌లోనూ ప్రజలకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బొట్టు మానసా నరేందర్, రత్నాకర్‌రెడ్డి, చిర్ర నాగరాజు, పేరాల సుధాకర్, శ్యాంసుందర్ రెడ్డి, పేరాల చొక్కయ్య, గోపాల్ రెడ్డి, గుర్రపు రమేశ్, అశోక్‌పాల్, మనోజ్, హరి, తరుణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం అందించాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 4 : వ్యాపార ధోరణితోకాకుండా వినియోగదారుల ఆరోగ్యంపై ఆ లోచించడంతో పాటు ఇందుకనుగుణంగా నాణ్యమైన ఆహారం అందించాలని ఎ మ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం పక్కన జఫర్‌గఢ్ మండలం ఉప్పుగల్లుకు చెందిన గాదెపాక అశోక్ ఏర్పాటు చేసిన హోటల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉరుకులు, పరుగుల జీవితంలో సమయం లేక ఎక్కువ మంది హోటల్ భోజనాలకు అలవాటుపడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో హోటల్ యజమానులు కస్టమర్ల ఆరోగ్యంపై ఆలోచించి నాణ్యమైన సరుకులతో ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గాదెపాక చిరంజీవి, అయోధ్య, లింగారెడ్డి, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, నగరబోయిన యాదగిరి, గట్టు రమేశ్, అంబటి కిషన్‌రాజు, ఫాతికుమార్, జీడి ప్రసాద్, సంపత్‌రాజ్ పాల్గొన్నారు.

చిన్నారికి ఆశీర్వాదం..

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 4 : మండలంలోని రఘునాథపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జక్కు అజయ్, అక్షర దంపతుల తనయుడు ఆర్యన్ష్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై కేక్ కట్ చేసి ఆర్యన్ష్‌ను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, సొసైటీ చైర్మన్ కరుణాకర్‌రావు, సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, బీఆర్ఎస్ నాయకులు జయపాల్‌రెడ్డి, పెద్దిరెడ్డి, ఎల్లమ్మ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

7నుంచి గ్రామాల్లో పారిశుధ్య వారోత్సవాలు

గ్రామ పంచాయతీలకు సర్కారు ఆదేశాలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 4 : జిల్లాలోని 281 గ్రామ పంచాయతీల్లో ఈ నెల 7నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ కమిషనర్ నుంచి గ్రామపంచాయతీలకు ఆదేశాలు అందాయి. సర్పంచులు పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. ఈ మేరకు గ్రామాల్లో వారం రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రతి ఊరునూ పరిశుభ్రంగా ఉంచాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి. దీని విజయవంతంకు ప్రత్యేకాధికారులతో కలెక్టర్, ఉన్నతాధికారులు సమావేశం ఏర్పాటు చేయనున్నారు. గ్రామాల్లోని రోడ్లను ప్రతి రోజూ క్లీన్ చేయాలని, వీధుల వెంట పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని, ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్‌వాడీ, పాఠశాలలు, హెల్త్ సెంటర్లు, బస్టాండ్లు, మార్కెట్ పెట్టే స్థలాలు శుభ్రం చేయాలని, గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన ఇండ్లను కూల్చి వేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. పైపు లైన్ లీకేజీలు అరికట్టాలని, దోమల నివారణకు మందులు పిచికారీ చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్లనే ఉపయోగించేలా ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని సూచించారు. ఈ నెల 15న అన్ని గ్రామాల్లో గ్రామ సభల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

ధర్మాపురంలో ప్రచారం చేస్తున్న ప్రచార సమితి సభ్యులు

ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

దేవరుప్పుల, ఫిబ్రవరి 4: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతతోపాటు మన సంస్కృతీసంప్రదాయాలను పరిరక్షించాలని హిందూ జ్ఞాన ధర్మ ప్రచార బాధ్యులు అన్నారు. ఆదివారం మండలంలోని ధర్మాపురంలో ఇంటింటికీ వెళ్లి వారు ప్రచారం చేశారు. భగవద్గీత విశిష్టతను వివరిస్తూ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పంచాక్షరి, రామరాజు మాట్లాడుతూ మన దేశ ఆచార వ్యవహారాలను అందరూ గౌరవించాలని కోరారు. ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భువనగిరి, జనగామ, చేర్యాల, తొర్రూరు మండలాల బాధ్యులు భాస్కర్, రాము, శంకర్, లక్ష్మీనారాయణ, సాయిరాజ్, అశోక్, ఉపేందర్, లింగస్వామి, కోటి, మల్లేశ్, ప్రసాద్, శ్రీనివాస్, లత, ధనలక్ష్మి, జయమ్మ, రమాదేవి, శ్రీజ, లావణ్య, కవిత తదితరులు పాల్గొన్నారు

వైద్య సేవల్లో డాక్టర్ సుధాకర్‌కు పురస్కారం

పేరాల సుధాకర్‌ను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 4 : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్న చిల్పూరు మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన డాక్టర్ పేరాల సుధాకర్‌కు జాతీయ పురస్కారం లభించింది. ఈ నేపథ్యంలో ఆదివారం హనుమకొండలో యువ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గ్రామీణ వైద్య సేవల్లో విశిష్ట సేవలకుగాను తెలుగు వెలుగు విశిష్ట కీర్తి వైద్య సేవారత్న జాతీయ గౌరవ పురస్కారంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పోలోజు రాజుకుమార్, ఆర్ఎంపీ వైద్యుల అసోసియేషన్ స్టేష న్ ఘన్‌పూర్, చిల్పూరు మండలాల అధ్యక్షులు గుయ్య గట్టయ్య, పేరాల చంద్రమౌళి పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 4 : పాఠశాలలో చదువుకుని వెళ్లిపోయిన స్నేహితులంతా 31 ఏళ్ల అనంతరం కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందంగా గడిపారు. మండలంలోని తాటికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 31ఏళ్ల క్రితం పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం మల్లన్నగండి రిజర్వాయర్ సమీపంలోని సమ్మక్క, సారలమ్మ జాతర ప్రాంగణంలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, బాబురావు, ఉబ్బని మల్లేశం, పురుషోత్తం రెడ్డి, శ్రీను, శేఖర్, ఈరన్న, విజయ, రమాదేవి, మణెమ్మ, నిర్మల, వీరన్న, వెంకటయ్య, గోపాలరత్నం, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో పట్టభద్రుల ఓటరు నమోదు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 4 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు త్వరలో నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఓటరు నమోదు చేపట్టారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప నేతృత్వంలో ఓటరు నమోదు ప్రారంభించారు. నాయకులు బల్ల శ్రీనివాస్, చంద్రమౌళి, నగేశ్, గణేశ్, భాస్కర్, జలందర్, రవీంద్రాచారి, కనకాచారి పాల్గొన్నారు.

అటవీ శాఖలో ఎన్నికల సందడి

- పోటాపోటీ జూనియర్ ఫారెస్టర్స్ అసోసియేషన్ ఎన్నికలు
- ఇప్పటికే యూనిట్ స్థాయి ఎన్నికలు పూర్తి
- ఆసక్తి రేపుతున్న రాష్ట్ర కమిటీ అధ్యక్షుడి ఎన్నిక
- ఉమ్మడి వరంగల్ నుంచి పోటీలో సాంబూనాయక్

వరంగల్, ఫిబ్రవరి 4 (నమస్తేతెలంగాణ): అటవీశాఖలో ఎన్నికల సందడి నెలకొంది. కొద్ది రోజుల నుంచి జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆసక్తి రేపుతున్నాయి. సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి. మునుపెన్నడూ లేని రీతిలో ఈసారి ప్రాధాన్యం సంతరించుకుంది. వరంగల్ నుంచి కొండా సురేఖ రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తుండడమే ఇందుకు కారణం. అటవీశాఖలో కీలకమైన జూనియర్ ఫారెస్టర్స్ అసోసియేషన్ ఎన్నికలు మూడేళ్లకోసారి జరుగుతున్నాయి. ఈ శా ఖలో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల ఎన్నికల్లో ప్రతిసారీ తీవ్ర పోటీ ఏర్పడుతున్నది. యూనిట్, రాష్ట్రస్థాయిలో యూనియన్లు తమ ప్యానల్ గెలుపు కో సం తలపడుతున్నాయి. ఇప్పటికే యూనిట్ స్థాయిలో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు ముగిశాయి. అటవీ శాఖలోని భద్రాద్రి జోన్‌లో గల యూనిట్ల ఎన్నికలు కొద్ది రోజుల క్రితం ప్రశాంతంగా ముగిశాయి. ఈ జోన్‌లో వరంగల్–హనుమకొండ, మహబూబాబాద్‌తోపాటు ఇల్లందు, ఖమ్మం, మణుగూరు, పాల్వంచ, కొత్తగూడెం యూనిట్లు ఉన్నాయి. వరంగల్–హనుమకొండ యూనిట్ జూనియర్ ఫారెస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జవహర్, కార్యదర్శిగా ధర్మ, కోశాధికారిగా సంతోష్ ఎన్నికయ్యారు. ఒక ఉపాధ్యక్ష పదవి కోసం తీవ్రస్థాయిలో పోటీ జరిగింది. మహబూబాబాద్ యూనిట్ అధ్యక్షుడిగా డిప్యూటీ రేంజ్ అధికారి సాంబూనాయక్ ఎన్నికయ్యారు. కాళేశ్వరం జోన్‌లోని ములుగు–తాడ్వాయి యూని ట్, ఏటూరునాగారం–వాజేడు యూనిట్లకూ తా జాగా ఎన్నికలు జరిగాయి. చివరగా ఆదివారం భూపాలపల్లి యూనిట్ ఎన్నికలు హోరాహోరీగా ముగిశాయి. దీంతో భద్రాద్రి, కాళేశ్వరం జోన్లలో యూనిట్ స్థాయిలో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు ముగిసినట్లు అటవీశాఖలోని యూనియన్లు వెల్లడించాయి. ఈ నెల 10, 11న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో రాష్ట్ర అధ్యక్ష, కార్య